# పరిణామం

నారాయణరావు చింకికోటు వంకెక్కింది. రెండు బత్తాయి కాయలు యశోఒడిలో పడ్డాయి. వాల్చి వున్న కుక్కిమంచంమీద మేను వాల్చింది ఆఫీసుయంత్రం.

"ఇకనుంచి నీవు రోజూ బత్తాయిలు రెండు తింటూవుండు."

"మీకు తెలియనట్లు మాట్లాడుతారు. మన కెక్కడినుండి వస్తాయండీ?"

"అదంతా నేను చూస్తాగా, అనవు సరంగా రోజూ రిక్షాకు మూడణాలు ఖర్చు చేస్తున్నాను. ఇకనుంచి నడిచే వస్తాను. కుణం పట్టదు. గుదులుపట్టిన కాళ్లకు పని కూడా తగుల్తుంది."

"పనితగలడానికి పగలల్లా శ్రమపడి అడుగు ముందుకు పడుతుందా? అయినా ఇట్లా ఎంతకాలమని గడుస్తుంది."

"మూడు నెలలేగా? గర్భిణీస్త్రీలకు పళ్ళ రసం మంచిదంటారు. అబ్బాయి బాగుంటాడు. తెలివైనవాడవుతాడు."

"అబ్బాయేనని మీరు కలగన్నారా ఏమిటి? అమ్మాయి ఎందు కవకూడదు?"

"బ్రొహ్మసిద్ధాంతిగారి మాట అబద్ధ మవుతుందా? తప్పకుండా అబ్బాయే."

"ఏదోలెండి వారి దయవలన ఇంతమాత్రమైనా అదృష్టం కల్గింది."

*   *   *   *

"ఎందుకండి రోజురోజుకు ఈ సామానులు? రేపు అబ్బాయి చదువుకొనే టప్పుడు ఇంకెన్ని ఖర్చులుంటాయి."

"చిన్నపిల్లలకు తెచ్చే వస్తువులను వద్దనకూడదు. ఇది అబ్బాయి వుయ్యాలపైన కడితే ఎంత అందంగా వుంటుంది! చిట్టిబాబు చూస్తూ ఆడుకుంటాడు.

"నాకుమాత్రం సంతోషం గాదండి? మన తాహతుకూడా చూడాలిగా. మీకు చెప్పులు పోయి ఎంతకాల మయింది చెప్పండి? వట్టికాళ్ళతో రోజూ నడిచే వస్తున్నారు. ఇటువంటివి నెమ్మదిగా తెచ్చుకోవచ్చుగా!

"చెప్పులు నెమ్మదిగా తీసుకుంటాను. ఎనిమిదోమాసం వెళ్ళినతరువాత త్రోపుడు బండి తెస్తే చిట్టిబాబు త్వరగా నడవడం నేర్చుకుంటాడు."

"చిట్టిబాబూ! చూడు నాయనా మీనాన్న నీకోసం ఎంత కష్టపడుతున్నారో! నీకు వుయ్యాల్లో బొమ్మ కట్టిగాని మంచినీళ్లు త్రాగరట."

*   *   *

"ఇవ్వాళ అంట్లు నీవే తోముతున్నావే! పనిమనిషి రాలేదా?"

"నేనే ఈ నెలనుంచి వద్దని చెప్పాను."

"ఎందు కని? నీకు కొంత అండగా వుండేది. రెండుపూటలు సరిగ్గా వచ్చి పని చేస్తూ వుండేది."

"పాత్రలుమాత్రం ఎన్ని వున్నాయిలెండి. చిట్టిబాబు పెద్దచదువుకు వెళ్లబోతున్నాడు. రోజూ ఏదో ఒక పుస్తకం కొనవల్సి వస్తుంది. పనిమనిషి నాలుగురూపాయలు ఎందుకైనా వుపయోగిస్తాయి."

"అయితేమాత్రం......"

రచన:

## శ్రీ వనకుమార్

"నేనేమన్నా గుడ్డిగుర్రాలకు పళ్లు తోమనా? మీరేమో ట్యూషననీ, ఆఫీసనీ ఆరోగ్యం పాడుచేసుకుంటూకూడా పని చేస్తున్నారు."

*   *   *

"చిట్టిబాబు నిద్రపోయాడా?"

"ఇంకా ఇంటికే రాలేదండి. బాబు ఎక్కడ చదువుకుంటున్నాడో? నేను అందుకే చూస్తున్నాను. తలుపు తీసివుంది. నాకు నిద్రకూడా వస్తోంది."

"నీవు పడుకో. నాకు నిద్రరావటంలేదు. అబ్బాయి అర్ధరాత్రివరకు రాడుగా. తలుపు దగ్గరకు వేసి వుంచితే వాడే గడియ వేసి పడుకుంటాడు."

*   *   *   *

"ఏంగోయ్! చిట్టిబాబు; పిట్టనగరకు వెళ్ళటం లేదటే? బాబుగారేమైనా భీష్మప్రతిజ్ఞ చేశారా?"

"డబ్బు లేదురా. నూటు కుట్టించాను. ఏదో కొంత పెద్దపట్టణాన్ని ఎక్కబోతున్నాంగా."

"నేనుకూడా మానుకుంటున్నానురా. ఎంత డబ్బిచ్చినా గోడచాటు కెళితే మరల ఇవ్వాలి."

"అందుకేరా నాకు కోపం. కొంతకాలం రోజులు కష్టంలో వుండి డబ్బు ఇవ్వకపోతేనే ముఖం చూపించనప్పుడు మనం ముఖంవాచి కూచున్నామా?"

"చిట్టిబాబు! నాకు ఆఫీసు టైమయింది. ప్రస్తుతం ఈ నాల్గునూటుల్తో కాలం గడుపుకో. తరువాత శలవులకు వచ్చినప్పుడు చూదాం. నేను వెళుతున్నాను బాబు. ఆరోగ్యం జాగ్రత్త."


క్రొత్త డిజైనుల స్టాకు చేరినది

క్రొత్త డిజైనుల స్టాకు. 15 రోజులవరకు గొప్ప తగ్గింపు ధరలు. జ్యూయల్సు కలిగిన వాచీలు 10 సం॥ గ్యారంటీ.



న్యూ స్టయిల్ అలారం ~~35/-~~ 17/-

స్పెషల్ రేడియం ~~42/-~~ 20/8/-

పాకెట్ వాచి ~~30/-~~ 14/-



5 జ్యూయల్సు రేడియం సెంటర్—సెకండ్ ~~72/-~~ 26/-

రైల్వే గార్డనర్ క్రోమియం ~~55/-~~ 24/-

గోల్డు కమాండర్ సుప్రీం ~~85/-~~ 32/-



15 జూయల్సు రెక్టాంగులర్ స్పెషల్ ~~130/-~~ 55/-

ఫ్రేం గోల్డు డీసెంట్ చిన్నది ~~80/-~~ 33/-

పురుషుల పారిస్ షేప్ ~~96/-~~ 41/-



క్రోమియం రేడియం ~~40/-~~ 20/8/-

స్పెషల్ గోల్డు సెకండ్ ఏడిల్ ~~52/-~~ 23/8/-

POSTAGE EXTRA, FREE ON TWO.

STANDARD WATCH COMPANY
POST BOX NO. 288. CALCUTTA-1

"బండి టైమయిందమ్మా!"

"వస్తున్నాను బాబు. ఏమి కొనబోయినా మండిపోతున్నాయి నాయనా! పాతిక జోళ్లు లడ్డులు పెట్టెలో పెట్టాను. చదువులో బడి ఆరోగ్యం చెడగొట్టుకు నేవు. జాగ్రత్తగా వుండు బాబు! మీ నాన్నకు శక్తి చచ్చిపోయింది. నిన్ను కాలేజీలో చదివించడానికి ఎంత కష్టపడుతున్నారో నీవు చూస్తూనే వున్నావుగా. డబ్బు కాస్త కనిపెట్టి వాడుకో నాయనా."

"చిట్టిబాబు వెళ్లేవుంటాడు."

"మధ్యాహ్నం రెండుగంటలకే చేరివుంటాడు. ఇల్లు బావురుమంటూ వుంది."

"..............."

"పిచ్చిదానా కళ్ల నీళ్లెందుకు?"

"నన్ను అంటున్నారుగాని మీరు కళ్లు ఎందుకు తుడుచుకుంటున్నారు?"

"కళ్లంతా నొప్పులుగా వుంది లే. రెండు మెతుకులు తిని పడుందాం."

"ఇదిగో; చిట్టిబాబువుత్తర మనుకుంటాను. మీరు వెళ్లగానే వచ్చింది,"

"మనం వ్రాసిన మొదటివుత్తరం అందలేదట. నేను జబ్బుగా వుండటంవల్ల వుత్తరం వ్రాయలేకపోయాను. చాలా నీరసంగా వున్నాను. డాక్టరు బలానికి పళ్లు పాలు తీసుకోమన్నాడు, నాలుగు మందు సీసాలుకూడా వ్రాసియిచ్చాడు. కాని దాదాపు వందరూపాయలవుతాయని నేనే మానేశాను. ఇవన్నీ అమ్మకు చెప్పవద్దు, బెంగపెట్టుకొంటుంది."

"ఏమో చిట్టిబాబు ఎంత చిక్కిపోయాడో?"

"అంతా విను. మనబ్బాయి తెలివిగలవాడని నేను మొదటే చెప్పాగా? మూడు కానులతో పనిజరిగేటప్పుడు రెండణాలు దండగెందుకని కవరు వ్రాయలేదట. జబ్బుగా వుందని ఆదుర్దాతో కష్టపడి డబ్బు పంపేరు. ఆపనిమాత్రం చేయకండి. అమ్మకు నా నమస్కారాలు అని వ్రాశాడు."

"పిచ్చిబాబు! నా కళ్లముందే మెదులుతున్నాడు. చదువంటే మాటలా. ఇనపగుగ్గిళ్లు. ఒకవైపు చదువు, మరోవైపు బలహీనత. మరల తిరగబెడుతుందేమో! సరే లెండి, నా రెండుగాజులు అమ్మి రేపు డబ్బు పంపండి. మందు తినమని గట్టిగా వ్రాయండి. నాకు నగలుమాత్రం ఇంకా ఎందుకు. మనకన్నీ మన చిట్టిబాబే."

"నీగాజులు ఎందుకులే, ఇక ఎట్లాగూ బంగారం కొనలేము. ట్యూషనులో నాసైకిలు కనిమిగిల్చినడబ్బువుందిగా. అదిపంపుతాను."

"మీ ఆరోగ్యం చూడండి, రోజు రోజుకు చెడిపోతోంది. అఫీసునుంచి వస్తారు. మరల ట్యూషన్లకు వెళతారు. ఎంతకాలం ఇట్లా నడవగల్గుతారు. కళ్లు ఎంత లోతుకు పోయాయో చూడండి."

"మనంమాత్రం ఎల్లకాలం కష్టపడతామా? చిట్టిబాబు ఏదైనా వుద్యోగంలో చేరాడంటే ముసలితనంలో హాయిగా కూర్చోవచ్చు."

* * * *

"ఏమోయ్ చిట్టిబాబూ? పెద్ద ధనికుని వలె వెళ్లి గబగబ షావుకారుకొట్లో చీరె, జాకెట్టు కొన్నావుగదా డబ్బెక్కడినుంచి తెస్తావోయ్. రేపు షావుకారు సతాయిస్తే నీలకాంతం ఇస్తుందో నీవిస్తావో తెలదు."

అందుకేరా జగం నిన్ను పిచ్చికొయ్య అనేది. ఒక కార్డుతో డబ్బు డబ్బుతాతకూడా వస్తాయి చూసుకో. వుపాయం లేనివాళ్లను వూళ్లో వుండనివ్వద్దన్నారు. ఇంటినుంచి డబ్బు తెప్పించాలంటే మీరందరు నాదగ్గరే నేర్చుకోవాలిరా. కాస్త అప్పుడప్పుడు డాంబికంగా మెసలకపోతే వీడెక్కడో దరిద్రుడురా అనుకుంటుంది"

"సరేలే! వుపన్యాసం కట్టిపెట్టి కాస్త మంచినీళ్లు త్రాగు. ఒకప్రక్కన మూతి కాలినా ఇంకా ఆ సిగరెట్టునే పీకుతావు దేనికి, ఇంకొకటి ముట్టించు."

"చిట్టిబాబుగారున్నారా? తలుపు తియ్యండి."

"ఎందుకు?"

"చిట్టిబాబుగారికి మనియార్డరు వచ్చిందండి." ★


# ప్రమాదరక్షణకు ప్రశస్తమైనది భీమా

ఎప్పుడేప్రమాదం వచ్చేదీ, ఏక్షణం ఎలా ఉండేదీ తెలియని ఈదినాల్లో
అగ్ని * మోటార్‌కారు * కార్మికనష్టపరిహారం
నౌకా * ఫయుడిలిటీ గ్యారంటి * మొదలైన భీమాలకు

మాతో సంప్రదించండి :

యునైటెడ్ ఇండియా ఫైర్ అండ్
జనరల్ ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్,
"యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు"
ఎస్ప్లనేడ్ - మద్రాసు.

Telephone : 4241. Telegrams : "UNIGEN"

బ్రాంచీలు :
బొంబాయి - కలకత్తా - కొలంబో - సింగపూరు.